ప్రజాశక్తి
శుక్రవారం 2 జనవరి 2026
8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

నేటి నుండి పుస్తకాల పండుగ

● 300 పైగా స్టాల్స్ ఏర్పాటు ● ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో 36వ పుస్తక ప్రదర్శన శుక్రవారం ప్రారంభం కానుంది. నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగే పుస్తక మహోత్సవానికి నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తిచేశారు. పుస్తక ప్రదర్శనలో 300లకుపైగా స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి ప్రచురణ కర్తలు హాజరవుతున్నారు. గతం కంటే ఈ ఏడాది అదనంగా 60కి పైగా స్టాల్ ఏర్పాటు చేశారు. చెన్నై, బెంగుళూరుతోపాటు, న్యూఢిల్లీకి చెందిన ప్రచురణ కర్తలు కూడా స్టాల్ ఏర్పాటు చేస్తున్నారు. పుస్తక ప్రదర్శనతోపాటు ప్రతి రోజూ డాక్టర్ బి.వి.పట్టాభిరామ్ సాహిత్య వేదికపై సాహితీ కార్యక్రమాలు, వివిధ ప్రచురణ సంస్థల నూతన పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అలాగే విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రతిభా వేదికపై చిత్రలేఖనం, వివిధ పోటీలను నిర్వహించనున్నారు.

10 శాతం రాయితీ

పుస్తక ప్రదర్శనలో భాగంగా అన్ని పుస్తకాలపై ప్రత్యేకంగా 10 శాతం రాయితీ ఇవ్వనున్నారు. ప్రధానంగా విద్యార్థులకు ఉపయుక్తమైన జాతీయ స్థాయి ప్రచురణ సంస్థలు స్టాల్ ఏర్పాటు చేయడంతోపాటు నూతన పుస్తకాలను కూడా విజయవాడ వేదికగా ఆవిష్కరించనున్నారు.

జన విజ్ఞాన వేదిక స్టాల్...

సైన్స్ పట్ల యువతకు, విద్యార్థులకు అవగాహన కల్పించటానికి జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శనలో ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేస్తున్నారు. వివిధ ప్రదర్శనల ద్వారా సందర్శకులకు మూఢనమ్మకాలపై అవగాహనన కల్పించనున్నారు.

వార్తలు లోపలి పేజీల్లో

వాడవాడలా నూతన సంవత్సర వేడుకలు

రేషన్‌కార్డుదారులకు చెక్కి గోధుమపిండి

● రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ విసి, ఎమ్‌డి ఎస్.ఢిల్లీరావు
● సబ్సిడీపై ప్రతి నెలా 20 కిలోలు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా ఆహార భద్రతను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో రేషన్‌కార్డుదారులకు ప్రభుత్వం రూ.20లకే కిలో చెక్కి గోధుమపిండి అందిస్తోందని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ వీసీ, ఎమ్‌డి ఎస్.ఢిల్లీరావు తెలిపారు. విజయవాడ అర్బన్ పరిధిలోని పటమట, ఏపీఐఐసీ కాలనీలోని చౌక ధరల దుకాణంలో కార్డుదారులకు గురువారం చెక్కి గోధుమపిండి పంపిణీ కార్యక్రమాన్ని ఢిల్లీరావు.. పౌర సరఫరాల డైరెక్టర్ ఆర్.గోవిందరావు, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఢిల్లీరావు మాట్లాడుతూ ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా కొత్త సంవత్సరం ప్రారంభం రోజున సంక్రాంతికి ముందు ఓ మంచి కార్యక్రమాన్ని ప్రారంభించినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. రాయితీతోనే నాణ్యమైన, పోషకాలతో కూడిన గోధుమ పిండిని అందిస్తామన్నారు. ప్రతినెలా కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన 1,850 టన్నుల గోధుమలను తీసుకొని వాటి ద్వారా గోధుమపిండి సరఫరాకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రోలర్ మిల్లింగ్‌తో పోలిస్తే స్టోన్ గ్రైండింగ్ వల్ల ఫైబర్ వంటివి తగ్గిపోకుండా ఉంటాయన్నారు. ఈ నేపథ్యంలో మిల్లింగ్ సమయంలో పోషకాలు ఎక్కువగా నష్టపోకుండా ఉండేలా చర్యలు తీసుకొని చెక్కి గోధుమపిండిని అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ప్రధాన కేంద్రాల్లో గురువారం సరఫరా చేస్తున్నామని చెప్పారు. దశల వారీగా కార్యక్రమాన్ని విస్తతం చేయనున్నట్లు వెల్లడించారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రేషన్ పంపిణీలో ఏవైనా సమస్యలు ఎదురైతే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, పౌర సరఫరాల డైరెక్టర్ ఆర్.గోవిందరావు మాట్లాడుతూ జాతీయ ఆహార భద్రతా చట్టం, 2013 మార్గదర్శకాలకు (మిగతా 2లో)

పటమట ఏపీఐఐసీ కాలనీలో చెక్కి గోధుమపిండి పంపిణీ చేస్తున్న ఢిల్లీరావు, లక్ష్మీశ

రాజధాని బాధితులకు ప్రత్యామ్నాయం ఎక్కడ?

● లే అవుట్లు ఖరారు కాకుండానే ఇళ్ల తొలగింపునకు గ్రామసభలు ● రాజధాని రైతుల్లో పెరుగుతున్న అసంతృప్తి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

అమరావతి రాజధాని గ్రామాల్లో నూతనంగా నిర్మిస్తున్న రహదారులకు అవసరమైన భూములు తీసుకునేందుకు రోడ్డు పక్కన ఉన్న ఇళ్లను తొలగించాల్సి వస్తోంది. ఆయా గ్రామాల్లో రోడ్డు పక్కన ఉన్న నివాసితుల ఇళ్లకు చెందిన స్థలాలను స్వాధీనం చేసుకునేందుకు సిఆర్‌డిఎ అధికారులు నిర్వహిస్తున్న గ్రామసభలు వివాదాస్పదంగా మారాయి. ఈ-1 నుంచి ఈ-10 వరకు, ఎన్-1 నుంచి ఎన్-8 వరకు రాజధానిలో కీలకంగా ఉన్నాయి. మందడం గ్రామానికి నాలుగు వైపులా కీలక మార్గాలు వెళ్తున్నాయి. ఈ గ్రామానికి ఉత్తరం వైపు ఈ-3 సీడ్ యాక్సిస్ రోడ్డు ఉండగా తూర్పున ఎన్-7 రోడ్డు ఉంది. దక్షణాన ఈ-5 ఉండగా పడమర ఎన్-9రోడ్డు వెళ్తుంది. తాజాగా ఈ-8 రోడ్డు నిర్మాణం కోసం మందడం గ్రామంలోని ఇళ్లు తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. గ్రామంలో పలు ఇళ్లు కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయంగా స్థలాలను ఎంపిక చేయకుండానే సిఆర్‌డిఎ అధికారులు రైతులతో చర్చలు జరపడం, ఇళ్లు, స్థలాలను కోల్పోతున్న తమకు ప్రత్యామ్నాయంగా స్థలాల ఎంపికకు ఎటువంటి లే అవుట్‌లను ఎంపిక చేయకపోవడం వల్ల ప్రజల్లో అలజడి ప్రారంభమైంది.

మొత్తం 29 గ్రామాల పరిధిలో తొలి విడత 11 గ్రామాల్లో పరిధిలో రహదారుల అభివృద్ధిని చేపట్టారు. అటు సత్తెనపల్లి నుంచి ఇటు విజయవాడ నుంచి వచ్చే వాహనాల రాకపోలకు కీలకమైన మందడం, రాయపూడి ప్రధాన రహదారి విస్తరణకు పూనుకొన్న సిఆర్‌డిఎ అధికారులు రోడ్డు పక్కన ఉన్న నివాసితుల ఇళ్లను స్వాధీనం చేసుకుంటామని చెబుతున్నారు. కానీ వారికి ప్రత్యామ్నాయంగా ఇంత వరకు ఎటువంటి లే అవుట్‌లను సిద్ధం చేయలేదు. రాజధానికి భూ సమీకరణలో భూములిచ్చిన రైతులకు రిటర్నబుల్ ప్లాట్‌ల కేటాయింపుల్లో కొంత మంది తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపణలు విన్పిస్తున్నాయి. ప్రధానంగా వాగులు, వంకలు, ముంపు ప్రాంతాల్లో, వీధి పోటు ఉన్న చోట ప్లాట్లు కేటాయింపుపై ఇప్పటికే అసంతృప్తిగా ఉన్న రైతులు తాజాగా రోడ్ల నిర్మాణం పేరుతో రోడ్డు పక్కన ఇళ్లను తొలగించాలన్న ప్రతిపాదనలపైనా ఆగ్రహంగా ఉన్నారు. ప్రదానంగా ఇళ్లు, స్థలాలు కోల్పోయే వారికి ఇచ్చే ప్యాకేజి, ప్రత్నామ్నాయ స్థలాల కేటాయింపుపై అస్పష్టత రైతుల్లో అలజడి కల్గడానికి కారణమవుతోంది.

ఇటీవల మందడం గ్రామసభలో దొండపాటి రామారావు అనే రైతుల మృతి కలకలం రేపింది. రాజధాని గ్రామాల్లో అంతర్గత అభివృద్ధి పనులకు రూ.900 కోట్లు కేటాయించినా స్థానికుల భాగస్వామ్యంతో ప్రణాళికలు రూపొందలేదని పలువురు బహిరంగంగానే ఆరోపించారు. తాజాగా రోడ్ల నిర్మాణం కోసం తమకు సీడ్ యాక్సిస్ రోడ్డు పక్కన తమకు ప్రత్యామ్నాయ స్థలాలు అడిగితే సిఆర్‌డిఎ అధికారులు స్పందించడం లేదని రైతులు విమర్శిస్తున్నారు. వ్యాపారులకు, పారిశ్రామిక వేత్తలకు అడిగిన ప్రదేశంలో స్థలాలు ఇస్తున్నారని రైతులకు మాత్రం ఏ గ్రామం వారికి ఆగ్రామంలో ఇవ్వాలనే నిబంధనలను అమలు కావడం లేదని రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మాజీ ఎంపి గోకరాజు గంగరాజు ఉండవల్లి, పెనుమాకకు చెందిన భూములిస్తే ఆయనకు వెలగపూడిలో సిఎం చంద్రబాబు నూతన నివాసం వద్ద ప్రతామ్నాయ ప్లాట్లు కేటాయించిన విషాయన్ని రైతులు గుర్తు చేస్తున్నారు. తమకు మాత్రం ఇచ్చిన చోట తీసుకోవాలనే హకుం జారీ చేయడం ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన తాము ఇప్పుడు ఇళ్లు కూడా కోల్పోవాల్సిందేనా అనే బాధ రైతుల్లో వ్యక్తమవుతోంది.

నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

- ఐఅండ్‌పిఆర్ డైరెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్
- ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో : సమయం ఆదాతోపాటు సులభతరంగా పనిచేయడానికి ఆధునిక సాంకేతికతను ఉద్యోగులు ఉపయోగించుకోవడం వల్ల మెరుగైన ఫలితాలు సాధించవచ్చని సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కే. ఎస్. విశ్వనాథన్ తెలిపారు. స్థానిక పండిట్ నెహ్రూ బస్టేషన్ ప్రాంగణం ఎన్టీఆర్ పరిపాలనా భవనం రెండో అంతస్థులోని సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనరేట్ లో గురువారం నూతన సంవత్సరం సందర్భంగా సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కే. ఎస్. విశ్వనాథన్ ఉద్యోగులతో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంచాలకులు కే.విశ్వనాథన్ ఉద్యోగులు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం మాట్లాడుతూ మారుతున్న కాలంతోపాటు ఉద్యోగులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలైన క త్రిమ మేధ (ఏఐ), చాట్ జీపీటీ, గూగుల్ జెమినీ లాంటి వాటిని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. దీనివల్ల సమయం ఆదాతోపాటు పనిని సులభతరంగా చేయొచ్చన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులుగా గా ఈ శాఖలో చేరి స్వల్పకాలమే అయ్యిందని, గతంలో కంటే ఉద్యోగులు తమ పనితీరులో మెరుగైన ఫలితాలు కనపర్చారని కితాబిచ్చారు. ప్రెస్ రిలీజ్ లకే పరిమితం కాకుండా, కొత్త ప్రచార పద్ధతులను అవలంబించాలని, ఇందుకోసం ఒక ప్రత్యేక వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఉద్యోగి కొత్త విషయాలను నేర్చుకుంటూ ముందుకెళ్లడం వల్ల శాఖ మరింత బలోపేతమై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్య సాధనకు చేరువకాగలమన్నారు. శాఖలో సిబ్బంది కొరత ఉన్నా, కొత్త జిల్లాలు ఏర్పడటంతో పని భారం పెరిగినా అందుబాటులో ఉన్న అధికారులు, సిబ్బందితోనే విజయవంతంగా తమ విధులు నిర్వర్తించడం అభినందనీయమని సంచాలకులు కే. ఎస్. విశ్వనాథన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు సంచాలకులు ఎల్.స్వర్ణలత, జాయింట్ డైరెక్టర్లు పి.కిరణ్ కుమార్, ఐ.సూర్యచంద్రరావు, సీఐఈ ఓ. మధుసూధన, ఆర్ఐఈ డాక్టర్. టి.నాగరాజ, డిప్యూటీ డైరెక్టర్లు బి. పూర్ణచంద్రరావు, పి. వెంకట్రాజ్ గౌడ్, డి. రమేష్, అసిస్టెంట్ డైరెక్టర్లు పి. రాజశేఖర్, ఏఎస్ వీరభద్రరావు, కే. నారాయణ రెడ్డి, కే. తిరుపాలయ్య, ఎస్వీ మోహన్ రావు, ఏవో పి. సుదర్శనరావు, జేఈవో నాగరాజు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

సిపిఎం సీనియర్ సభ్యులు వెంకటేశ్వరరావు మృతి

ప్రజాశక్తి - విజయవాడ : సిపిఎం సీనియర్ సభ్యులు నక్కా వెంకటేశ్వరరావు (90) గురువారం విజయవాడ ఏలూరురోడ్డులోని మారుతీనగర్‌లో మృతిచెందారు. ఆయనకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. మనుమడు నక్కా వెంకటేష్ సంరక్షణలో ఉంటూ వృద్ధాప్యం కారణంగా మరణించారు. పాత గన్నవరం తాలూకా సిరివాడ గ్రామంలో 1936లో జన్మించారు. పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో పనిచేశారు. ముందుగా యువజన సంఘంలో పనిచేస్తున్న సమయంలో ఉపాధి కోసం సిరివాడ గ్రామం నుండి విజయవాడ మారుతీనగర్ వచ్చారు. సిపిఎం సభ్యునిగా మారుతీనగర్, మధురానగర్ ప్రాంతాల్లో చాలాకాలం ఉన్నారు. అనంతరం 2006 నుండి మాచవరం శాఖలో పార్టీ సభ్యునిగా ఉన్నారు.

నివాళులర్పించిన నేతలు

వెంకటేశ్వరరావు భౌతికకాయాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు, తూర్పు సిటీ కార్యదర్శి పి.కృష్ణ, నాయకులు పి.మురహరి, జి.నటరాజు తదితరులు సందర్శించి నివాళులర్పించారు. ఆయన భౌతికకాయంపై అరుణ పతాకం కప్పి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఇంకా సిపిఎం మధురానగర్ శాఖ నాయకులు చిన్న, విజయ, షేక్ షకీల తదితరులు కూడా ఆయన భౌతికయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

రహదారి భద్రతా మాసోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ : ఎన్టీఆర్ జిల్లాను రహదారి ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమష్టి భాగస్వామ్యం అవసరమని.. ఈ నెల 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు 37వ రహదారి భద్రతా మాసోత్సవాలు జరగనున్నాయని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. 37వ రహదారి భద్రతా మాసోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ డా. జి.లక్ష్మీశ గురువారం కలెక్టరేట్‌లో రవాణా శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ శిక్షణతో భద్రత, సాంకేతికత ద్వారా పరివర్తన ఇతివ త్తంతో రవాణా శాఖ ఆధ్వర్యంలో ఈ మాసోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. సమన్వయ శాఖల అధికారుల భాగస్వామ్యంతో ఈ మాసోత్సవాల సందర్భంగా వివిధ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వివిధ రకాల పోటీలు, ర్యాలీలు, సమావేశాలు వంటివి నిర్వహించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

సిపి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి - విజయవాడ : నగర పోలీస్ కమిషనర్ కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పోలీస్ కమిషనర్లు శ్రీకృష్ణ, కాంత్ పటేల్, షిరీన్ బేగం, తిరుమలేశ్వర రెడ్డి, కె.జి.వి.సరిత, కృష్ణప్రసన్న, ఎడిసిపిలు, ఎసిపిలు, సిఐలు తదితరులు పాల్గొన్నారు.

రేషన్‌కార్డుదారులకు చెక్కి గోధుమపిండి

(మొదటి పేజీ తరువాయి)

అనుగుణంగా లబ్ధిదారులకు వివిధ సరుకులు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి ప్రభుత్వం నాణ్యమైన పోషక సహిత గోధుమపిండిని అందిస్తోందన్నారు. మిల్లింగ్, ప్యాకింగ్, రవాణా ఇలా ప్రతి దశలోనూ జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం పేదల క్షేమం, సంక్షేమం లక్ష్యంగా ఎప్పటికప్పుడు ప్రత్యేక కార్యక్రమాలను పట్టాలకెక్కిస్తోందన్నారు. వీటిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈకార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, ఏఎస్‌వో శ్రీనివాసులు నాయుడు, జిల్లా డీలర్ల అసోసియేషన్ కార్యదర్శి శివప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యాన వేడుకలు

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్టీఆర్ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) విజయవాడ తూర్పు నగర కమిటీ ఆధ్వర్యంలో గుణదల కార్మికుల అడ్డా వద్ద గురువారం కేక్ కట్ చేశారు. సిఐటియు చిత్రాన్ని ముగ్గులతో అలంకరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సిఐటియు నగర నాయకులు కార్యదర్శి పి.కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు వి.గురుమూర్తి, ప్రధాన కార్యదర్శి వి.బి.రాజు, నాయకులు పి.పాండు రంగారావు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు సమాచార శాఖ అధికారుల శుభాకాంక్షలు

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశకు జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారులు కేవీ రమణ, కె.రవి, వీవీ ప్రసాద్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నగరంలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఐఎంఎ ఆధ్వర్యాన వేడుకలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యాన గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఐఎంఎ హాలులో జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఎ అధ్యక్షుడు డాక్టర్ నాగవర ప్రసాద్ కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి డాక్టర్ అనురూప్ తోట, ఉపాధ్యక్షులు డాక్టర్ ఉప్పులేటి తారకప్రసాద్, బోడేపూడి చౌదరి, ట్రెజరర్ డాక్టర్ వంశీ, పూర్వ అధ్యక్షులు డాక్టర్ హనుమయ్య, పిఎస్ఎన్.మూర్తి, రమణమూర్తి, రహ్మాన్ పాల్గొన్నారు.

క్రీడా మైదానంలో ఎగ్జిబిషన్‌కు అనుమతి సరికాదు : వైసిపి

ప్రజాశక్తి - విజయవాడ సిటీ

క్రీడా మైదానంలో ఎగ్జిబిషన్ ఏర్పాటుకు ఎలా అనుమతి ఇచ్చారని వైసిపి ఎన్‌టిఆర్ జిల్లా అధికార ప్రతినిధి కామరాజ్ హరీష్ కుమార్ విఎంసి అధికారులను ప్రశ్నించారు. ప్రస్తుతం సైన్స్ సెంటర్‌లో ఉన్న ఎగ్జిబిషన్ పరికరాలను క్రీడా మైదానంలోకి ఎందుకు మారుస్తున్నారని అన్నారు. దీనిపై ఎంఎల్‌ఎ సుజనా చౌదరి స్పందించాలని కోరారు. గత ఏడాది అక్కడే అగ్ని ప్రమాదం జరిగి పలువురు మరణించారని గుర్తుచేశారు. అయినా జనావాసాలు ఉన్న ప్రాంతంలోని అదే మైదానంలో ఎగ్జిబిషన్‌కు అనుమతి ఇవ్వడం సరికాదని పేర్కొన్నారు.

సిపిఐ శతాబ్ది ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయాలి

- జల్లి విల్సన్, అక్కినేని వనజ



ప్రజాశక్తి - విజయవాడ : సిపిఐ శతాబ్ది ముగింపు ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కమాండ్ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ పిలుపు ఇచ్చారు. పార్టీ ముగింపు ఉత్సవాల్లో భాగంగా గురువారం వద్దులకు, బాలలకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. నగరంలోని 7వ డివిజన్ బోయపాటి మాధవరావు స్మారక గ్రంధాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి నగర కార్యదర్శి వర్గ సభ్యులు అప్పురబోతు రాము అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జల్లి విల్సన్, అక్కినేని వనజ పాల్గొని ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

నోటీసు
మహారాజ శ్రీతెనాలి ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఈ.పి.నెం.184/2022 ఇన్ ఓ.యస్.నెం.180/2019
బిట్వీన్ :
Pitha Sambasiva Rao, S/o Ramanjaiah, D.No. 5-18, Devarapalli Village...డి.హెచ్.ఆర్
ఎదిరి
Avanigadda Naga Raju .... జె.డి.ఆర్.
To,
Avanigadda NagaRaju, S/o Late Rama Rao, Guruvindapalli Village, Thotlavalluru Mandal, Krishna District.
పై నెంబరు ఈ.పి.లో మీకు శ్రీ కోర్టు ద్వారాను మరియు పోస్టు ద్వారాను నోటీసులు చేయించినను మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారు ఆర్డరు వేస్తూ మీ హాజరు కొరకు ది. 19-01-2026 తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు ఈ.పి.ని మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదాతేది : 19-01-2026
కంభంపాటి వెంకటేశ్వరరావు
డిహెచ్‌ఆర్ తరపు అడ్వకేట్,
తెనాలి. సెల్ : 98494 14350

రహదారి భద్రతా మాసోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి కలెక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో ప్రమాదాలు నివారించుటకు రహదారి భద్రతపై ప్రజలందరికీ విస్తృతంగా అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి క్యాంపు కార్యాలయంలో 37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా గోడపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జనవరి 1 వ తేదీ నుండి 31వ తేదీ వరకు జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను నిర్వహిస్తున్నా మన్నారు. ప్రజలు రహదారి భద్రతపై అవగాహన కలిగి ఉండాలని ఇందుకోసం రవాణా శాఖ అధికారులు విస్తృతంగా ప్రచారం నిర్వహించి రహదారి భద్రతపై చైతన్యం తీసుకొని వచ్చి రహదారి ప్రమాదాలను నివారించాలన్నారు. ఇందులో ముఖ్యంగా వాహనాల డీలర్లను, లారీ యజమానుల సంఘాలను, డ్రైవర్ శిక్షణ కేంద్రాలను భాగస్వాములు చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి శ్రీనివాసరావు, డిపిటిఓ వెంకటేశ్వర్లు, ఎంవిఐలు సిద్దిక్, నాని, నారాయణస్వామి, సంగీతరావు ఏఎంవిఐ సోనీ ప్రియా తదితర రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

కోర్టు ఏర్పాటుకు స్థల పరిశీలన

ప్రజాశక్తి-ఉయ్యూరు : గండిగుంట పరిధిలో కోర్టుకు అవసరమైన స్థలాన్ని ఉయ్యూరు జూనియర్ సివిల్ జడ్జి కె. శ్రీహరి గురువారం పరిశీలించారు. గ్రామానికి చెందిన సజ్జా వెంకటేశ్వరరావు కోర్టు నిర్మాణానికి ఎకరం పొలం విరాళంగా అందజేసేందుకు సమ్మతి తెలిపారు. ఆమేర జూనియర్ సివిల్ జడ్జి స్థలాన్ని పరిశీలించి తహసీల్దార్ సురేశ్ కుమార్, ఇతర అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాగిత గోపీచంద్, అశోక్కుమార్, సీనియర్ న్యాయవాదులు చంటిబాబు, ప్రసాద్, శ్రీకృష్ణ, వసుధారాణి, గీతాంజలి, ఉయ్యూరు చైర్మన్ వి. సత్యనారాయణ పాల్గొన్నారు

కృష్ణాజిల్లా మరింత అభివృద్ధి సాధించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీకి పలువురు అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు నగరంలోని జిల్లా కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయానికి విచ్చేసి కలెక్టర్ దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ 2026లో కృష్ణాజిల్లా మరింత అభివృద్ధి సాధించేందుకు సమన్వయంతో,సమష్టిగా కృషి చేద్దామని సూచించారు.అనంతరం అధికారులు, విద్యార్థులకు ఉపయోగపడే చిన్న సైజు బల్లలను పెద్ద మొత్తంలో అందించారు. జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖరరావు, కె.ఆర్.సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ హౌసింగ్ పీడీ పోతురాజు, బందరు, గుడివాడ, ఉయ్యూరు ఆర్డీలు కే స్వాతి, జి బాలసుబ్రమణ్యం, బిఎస్ హేలా షారోన్, డిఆర్డిఏ, మెప్మా ఐసిడిఎస్ పిడీలు హరిహరనాథ్, సాయిబాబు, ఎం.ఎన్ రాణి, కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి కూన రాంజీ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఉష, కలెక్టరేట్ ఏవో రాధిక, డిపిఒ జె అరుణ, ఉద్యాన, మత్స్య, పశుసంవర్ధక శాఖల అధికారులు జె జ్యోతి, నాగరాజా, చిన్న నరసింహులు, సాంఘిక, గిరిజన, వెనుకబడిన తరగతులు, వయోవ ద్ధులు విభిన్న ప్రతిభావంతులు సంక్షేమ శాఖల అధికారులు షేక్ షాహిద్ బాబు తదితర అధికారులు జిల్లా కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న జెసి

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : మంత్రి కొల్లు

ప్రజాశక్తి - కలక్టరేట్ (కృష్ణా) : వసతి గృహాల విద్యార్థులకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని వీటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత చదువులు చదవాలని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.నూతన సంవత్సరం సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ సొంత నిధులతో ఏర్పాటు చేసిన వంద ముస్తాబు కిట్లను మంత్రి కొల్లు రవీంద్ర విద్యార్థులకు అందించారు. ముస్తాబు కిట్లలో అద్దం, దువ్వెన, సబ్బు, నెయిల్ కట్టర్, పౌడర్, కొబ్బరి నూనె వంటివి ఇవ్వడం అభినందించదగ్గ విషయం అన్నారు. చిన్నవయస్సులోనే పరిశుభ్రత ,క్రమశిక్షణ, వ్యక్తిగత శుభ్రత, ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం, నేర్చుకునే సామర్థ్యాన్ని, విద్యార్థుల్లో పాజిటివ్ ఆటిట్యూడ్, చురుకుదనం పెంపొందించుకోవటం ముస్తాబు కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు షాహిద్ బాబు షేక్ అన్నారు. సహాయ సాంఘిక సంక్షేమ శాఖాధికారులు, వసతి గృహ శాఖాధికారులు పాల్గొన్నారు.

చీరలు పంపిణీ

ప్రజాశక్తి-పమిడిముక్కల : తాడంకి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులుగా పనిచేసే పదవి విరమణ చెంది మృతి చెందిన నాగేశ్వరావు అనేక సేవా కార్యక్రమాలు చేశారని జెడ్‌పిటిసి ఏనుగ వెంకటరమణ అన్నారు. గురువారం ఆయన వర్ధంతి సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ పేదలకు సేవ చేయడంలోనే మంచి ఉందని భావించి ఏనుగ నాగేశ్వరరావు అనేక సేవా కార్యక్రమాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఏనుగు మస్తాన్‌రావు పాల్గొన్నారు.

దుప్పట్లు, నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలం ఉప్పలూరు గ్రామంలో పెనమలూరు నియోజకవర్గం యువనేత బోడె.వెంకట్రామ్ ఆదేశాలతో లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ రూరల్ సెక్రెటరీ లయన్ ఇంజనీర్. రావి. సురేష్ బాబు ఆధ్వర్యంలో వంద మంది పేదలకు, వృద్ధులకు దుప్పట్లు, నిత్యావసర సరుకులు అందించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ రూరల్ సెక్రెటరీ రావి సురేష్‌బాబు మాట్లాడుతూ వందకు పైగా గ్రామాలలో 135కి పైగా ఉచిత మెడికల్ క్యాంపులు, నిర్వహించి అవసరమయిన వారికి ఉచితంగా మందులు,కళ్ళ ఆపరేషన్లు చేపించి కళ్ళజోడులు అందించామన్నారు. కంకిపాడు మార్కెట్ చైర్మన్ అన్నే ధన్నయ్య, కనగాల. సుబ్బారావు, చలసాని రాధాకృష్ణమూర్తి, కొండవీటి.శివయ్య, పడవల మధుసూదనరావు, గోరంట్ల నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

దోకిపర్రు ఆలయంలో అన్నదానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : నూతన సంవత్సర దినోత్సవాన్ని పురస్కరించుకుని దోకిపర్రు భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో మేనేజింగ్ డైరెక్టర్ పురిటిపాటి వెంకట కృష్ణారెడ్డి, సుధారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. జిల్లాలో నలుమూలల నుంచి విచ్చేసిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కుబడుల్ని తీర్చుకున్నారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. నిర్వాహకులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు ఉన్నారు.

'రాంగ్ డెసిషన్' సినిమా పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - మంగళగిరి : హెల్మెట్, సీట్ బెల్ట్ ఆవశ్యకతను తెలియజేస్తూ జనసేన యువనేత జన్ను రాజేష్ నిర్మించిన షార్ట్ ఫిలిం పోస్టర్ ను ఏపీ ఎమ్ ఎస్ఐడిసి ఛైర్మెన్, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిల్లపల్లి మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి అంకితం చేస్తూ నిర్మించిన షార్ట్ ఫిల్మ్ రాంగ్ డెసిషన్ పేరుతో వస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సినిమా డైరెక్టర్ & డిఓపి, నటుడు పవన్ లావురి, అసిస్టెంట్ డైరెక్టర్ డీకే బుడ్డు, స్టోరీ, స్క్రీన్ ప్లే, నటుడు దినేష్ కంద్రకుంట, నటి నటులు మౌనిక, శశి రాజు, కోటేశ్వరి, పండు, దీక్ష మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - మంగళగిరి : దేశ రాజకీయాల్లో గణనీయమైన మార్పులు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో అవి ప్రజలకు సానుకూలమా? ప్రతికూలమా? అన్న అంశంపై ప్రజలు లోతైన పరిశీలన చేయాల్సిన అవసరం ఉందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. గురువారం మంగళగిరి పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కోటా మాల్యాద్రి, నియోజవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

ప్రజాశక్తి-చల్లపల్లి : అతివేగం, మద్యం మత్తు కారణంగా జరిగిన ద్విచక్ర వాహనం ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. సేకరించిన వివరాల ప్రకారం చల్లపల్లి మండలం పురిటిటిగడ్డకు చెందిన గంజి నాని, కనపర్తి కళ్యాణ్ నడకుదురు రోడ్డులో ప్రయాణిస్తుండగా మేకావారిపాలెం - రాముడుపాలెం అడ్డరోడ్డు మధ్యలో బైక్ అదుపుతప్పి పడిపోయారు. ద్విచక్ర వాహనం నడిపిన నానికి చెవిలోంచి రక్తం వచ్చి స్పృహ తప్పిపోగా, వెనుక కూర్చున్న కళ్యాణ్ తీవ్రంగా గాయపడ్డాడు. 108 అంబులెన్స్ ద్వారా క్షతగాత్రులను తొలుత చల్లపల్లి ఆసుపత్రికి, ఆపై మెరుగైన చికిత్స కోసం మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ప్రసాద్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

దాసరి ప్రసాద్‌కు నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ గ్రామపం చాయతీలో పారిశుధ్య కార్మికుడు, డ్రైవర్గా విధులు నిర్వహిస్తున్న దాసరి ప్రసాద్ (54) గురువారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. ప్రసాద్ మృతదేహాన్ని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ జిల్లా కార్యదర్శి పోలినాయుడు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ కరీముల్లా సందర్శించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. చనిపోయిన కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. కాగా గత 20 సంవత్సరాలు పైబడి పంచాయతీలో ప్రసాద్ పనిచేస్తున్నారు. ఆయనకు భార్య ఇరువురు కుమారులు, ఇరువురు కుమార్తెలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ యూనియన్ మండల నాయకులు వై. శ్రీనివాసరావు, వై. రమాదేవి, జగన్, ఆదినారాయణ, ధనలక్ష్మి, కుమారి తదితరులు పాల్గొని నివాళు లర్పించారు.

పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ మండలం టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగం బాబూరావు జన్మదిన వేడుకలు మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. గురువారం మండల పార్టీ అధ్యక్షులు యాసం. చిట్టిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బాబూరావు చేత కేక్ కట్ చేయించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జనసేన సీనియర్ నాయకులు బచ్చు వెంకట్ నాథ్ ప్రసాద్, గుడివాక శివరావు, చందన నరసిం హారావు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్లకు షోకాజ్ నోటీసులు

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు పరిధిలో 30 అనధికార లేఅవుట్ల నుండి 10 శాతం కామన్ సైట్ స్వాధీనం చేసుకోనందుకు మున్సిపాలిటీలో కమిషనర్లుగా విధులు నిర్వహించిన 15 మందికి మున్సిపల్ శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ పి.సంపత్ కుమార్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. 30 అనధికార లేఅవుట్లలో 10 శాతం కామన్ సైట్ స్వాధీనం చేసుకోవడం అధికారులు విఫలమయ్యారని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో పేర్కొన్నారు. దీనికి సంబంధించి అనధికార లేఅవుట్ల యజమానుల నుండి 7కోట్ల 19లక్షల, 59వేల 500 రూపాయలు వసూలుచేయాలని విజి లెన్స్ అధికారులు నివేదికలో పేర్కొన్నప్పటికి ఆమొత్తాన్ని వసూలు చేయలేదని సామా జిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ గతంలో లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. ఆమేర విచారణ అనంతరం లోకాయుక్త జస్టిస్ పి.రజని ఆదేశాలతో రాష్ట్ర మున్సిపల్ శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ సంపత్ కుమార్ 15 మంది ఉయ్యూరు కమిషనర్లుగా విధులు నిర్వహించిన మున్సిపల్ కమిషనర్లకు నోటీసులు జారీచేశారు. కాగా 15 మంది కమిష నర్లపై చర్యల నిమిత్తం మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి పరిశీలనలో ఉందని శ్రీ నివాసగౌడ్ తెలిపారు.

ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సిపి

ప్రజాశక్తి-విజయవాడ : నూతన సంవత్సర ప్రారంభోత్సవం సందర్భంగా అర్ధరాత్రి నుండి బందోబస్త్ నిర్వహిస్తున్న క్రమంలో ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియం ఎదురుగా ఉన్న వ్యాస్ కాంప్లెక్స్ వద్ద కేక్ కట్ చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. అనంతరం అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు కృష్ణ కాంత్ పటేల్, షిరిన్ బేగం, ఎస్‌విడి.ప్రసాద్, ఏడిసిపిలు, ఏసిపిలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ అధ్యక్షులుగా దేవిశెట్టి

ప్రజాశక్తి - తిరువూరు : వాసవి క్లబ్ తిరువూరు అధ్యక్షులుగా విజయవాడ కనకదుర్గ మల్లేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు దేవిశెట్టి బాలకృష్ణ నియమితులయ్యారు. ఆయనతో పాటు వాసవి యువ సేన అధ్యక్షుడుగా అత్యం హరికృష్ణ, వాసవి వనిత సమైఖ్య అధ్యక్షురాలుగా అత్యం పుష్ప, వాసవి సీనియర్ సిటిజన్ అధ్యక్షులుగా గుడి మెట్ల సుబ్బారావులకు రీజనల్ చైర్మన్ సముద్రాల కిరణ్ కుమార్ నియామక ఉత్తర్వులు గురువారం అందజేశారు. తిరువూరు ఏరియాలో వాసవీ సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించనున్నట్లు బాలకృష్ణ తెలిపారు. నూతన అధ్యక్షులను వాసవీక్లబ్ జిల్లా నాయకులు కొత్తగుండ్ల ప్రసాదరావు, సభ్యులు కూన పవన్ కుమార్, నాళ్ళ సూర్యప్రకాశరావు, నాళ్ళ రామారావు, జూలూరు వెంకట రమణయ్య తదితరులు అభినందించారు.

ఆర్ఎస్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో నూతన సంవత్సరం ఆరంభం సందర్భంగా ఆర్ఎస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 100 మంది వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సభ అధ్యక్షులు అన్నెపాగ దుర్గామహేశ్వరరావు మాట్లాడుతూ సాటి మనిషికి సాయం చేయాలన్న సంకల్పంతో మహిళలకు చీరలు పంపిణీ చేయడం గొప్ప విషయమని, భవిష్యత్తులో ఆర్ఎస్ ట్రస్టు ద్వారా మరిన్ని కార్యక్రమాలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ అన్నెపాగ శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ రాణి, సెక్రెటరీ విజయరామరాజు, మాజీ ఎంపీటీసీ ఇదమ్మా, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధికి పని చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ : నూతన సంవత్సరం ప్రారంభం నేపధ్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఆధ్వర్యంలో కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో గురువారం ఎట్ హోమ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ ఎస్‌వి రాజశేఖర్‌బాబు, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ, డిసిపి జివి సరిత తదితర జిల్లాకు సంబంధించిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గత సంవత్సరం విజయాలను స్ఫూర్తిగా తీసుకొని 2026లో జిల్లా సమగ్రాభివృద్ధికి ఎన్‌టిఆర్ జిల్లా అధికారుల బృందం పని చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతలకు అనుగుణంగా సిఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేసినట్లు సమన్వయంతో పని చేసి జిల్లాను అన్ని విధాలుగా ముందు నిలిపేలా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి.



కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్



కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న సామినేని ఉదయభాను

ప్రజాశక్తి కేలండర్ల ఆవిష్కరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ప్రజాశక్తి రూపొందించిన 2026 నూతన సంవత్సర కేలెండర్‌ను స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), మాజీ ప్రభుత్వ విప్, జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను వేర్వేరుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాశక్తి ప్రజల పక్షమని, ప్రజా సమస్యలను వెలికితీసి ఆ సమస్యలు పరిష్కారమయ్యేలా కృషి చేస్తుందని తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారిధిగా ప్రజాశక్తి పని చేస్తుందని, ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడంలో ప్రజాశక్తి కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి నందిగామ డివిజన్ ఇంచార్జ్ ఎం.శ్రీనివాస్, ప్రజాశక్తి జగ్గయ్యపేట, వత్సవాయి విలేకరులు జె వెంకటరావు, కె రత్నబాబు, నాయకులు తుమ్మల ప్రభాకర్, కె ప్రహ్లాద్, వడ్లమూడి రాంబాబు, కె భాస్కరరావు. ఎం మురళి, ఎన్ శ్రీను, కె రమేష్, సిహెచ్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం నిత్య అన్నదానం పథకానికి నెల్లూరు జిల్లా ఆత్మకూరు మండలం నెల్లూరు పాలెం గ్రామానికి చెందిన చెరుకూరి శివ ప్రసాద్ నాయుడు, పావని దంపతులు రూ. 50,116లు విరాళంగా అందజేశారు. దాతలకు ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

వేర్వేరు కేసుల్లో 14 మందిపై కేసు నమోదు

ప్రజాశక్తి-గంపలగూడెం: సంక్రాంతి సమీపిస్తున్న నేపథ్యంలో మండల వ్యాప్తంగా గ్రామాల్లో కోడిపందాల జోరు ఊపందుకుంది. గురువారం గంపలగూడెంలోని ఊటుకూరు మామిడి తోటలో కోడి పందాల శిబిరంపై దాడి చేసి 8 మందిని అదుపులోకి తీసుకున్నామని, వారి నుండి ఒక కోడి, రూ.4100ల నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ రాజశేఖర్ తెలిపారు. అదేవిధంగా కొత్తపల్లి శివారున జరుగుతున్న కోడిపందాల శిబిరంపై దాడి చేసి ఆరుగురిపై కేసు నమోదు చేశామని, ఒక కోడి, రూ.3010 నగదును స్వాధీనం చేసుకున్నట్లు హెడ్ కానిస్టేబుల్ శ్రీధర్ తెలిపారు.

శిక్షణ కోసం ముస్సోరికి విఎంసి కమిషనర్

- ఇన్చార్జ్ కమిషనర్‌గా చంద్రశేఖర్

ప్రజాశక్తి-విజయవాడ : విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర శిక్షణ కోసం ముస్సోరి వెళున్నారు. ఈ శిక్షణ సుమారు నెల రోజుల పాటు ఉంటుందని విఎంసి ఆఫీసు వర్గాలు తెలిపాయి. అప్పటి వరకు ఇన్‌చార్జి కమిషనర్‌గా నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్సు) డాక్టర్ డి చంద్రశేఖర్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు తెలిసింది. కమిషనర్ స్థాయి నుంచి రాష్ట్రంలోని ఏదో ఒక జిల్లాకు కలెక్టర్‌గా త్వరలో వెళ్లే అవకాశం ఉందనే ప్రచారం నేపధ్యంలో ధ్యానచంద్ర శిక్షణ కోసం ముస్సోరి వెళ్తున్నట్లు సమాచారం. ఈ నెల 5 నుంచి శిక్షణ ప్రారంభమవుతున్న నేపధ్యంలో కమిషనర్ శుక్రవారం బయలుదేరి ముస్సోరి వెళ్తున్నట్లు తెలిసింది. కమిషనర్ కమిషనరేట్‌కు వెళ్లడంతో గురువారం విఎసిలోని జరిగిన నూతన సంవత్సర వేడుకలకు కూడా నగర కమిషనర్ అందుబాటులో లేకపోవడం గమనార్హం.

ఎన్‌టిఆర్ హెల్త్ వర్సిటీలో సోలార్ పవర్ యూనిట్

- కెనరా బ్యాంక్ రూ.40 లక్షలు అందజేత
- సామాజిక బాధ్యతగా బ్యాంకులు, కార్పొరేట్ సంస్థలు ముందుకు రావడం అభినందనీయం
- విసి డాక్టర్ చంద్రశేఖర్ రావు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బిలిటీ కింద డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీలో సోలార్ పవర్ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు కెనరా బ్యాంక్ ప్రతినిధులు రూ.40 లక్షలు నూతన సంవత్సరం ప్రారంభంలో అందజేయడం అభినందనీయమని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి.చంద్రశేఖరరావు అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా యూనివర్సిటీ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల సమక్షంలో గురువారం క్యాంపస్‌లో విసి కేక్‌ను కట్ చేయగా ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. కెనరా బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎ.రత్నాకరరావు రూ.40 లక్షల చెక్కును విసి చంద్రశేఖరరావుకు అందజేశారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా కార్పొరేట్ సంస్థలు, బ్యాంకులు నిధుల్ని అందజేయడం అభినందనీయమన్నారు. కెనరా బ్యాంక్ సామాజిక బాధ్యతను స్ఫూర్తిగా తీసుకుని మిగతా బ్యాంకులు కూడా ముందుకు రావాలని ఆయన కోరారు. సోలార్ పవర్ యూనిట్‌ను ఏర్పాటు చేయడం ద్వారా 100 కిలోవాట్ల విద్యుత్ ను ఉత్పత్తి చేసుకోవచ్చున్నారు. కోవిడ్ మహమ్మారి సమాజాన్ని అతలాకుతలం చేసిన సందర్భంలో ఎన్నో కార్పొరేట్ సంస్థలు ముందుకొచ్చి ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు, మందులు, మాస్కులు, శానిటైజర్లు ప్రభుత్వానికి అందజేసి సామాజిక బాధ్యతను చాటుకున్నాయన్నారు. విపత్తులు సంభవించినప్పుడు కార్పొరేట్ సంస్థలు, బ్యాంకులు, స్వఛ్ఛంద సేవా సంస్థలు ముందుకురావడం ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ రాధికారెడ్డి, రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ శ్రీహరి, ప్రముఖ సైక్రియాట్రిస్ట్ డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి, డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ డైరెక్టర్(రీసెర్చ్) డాక్టర్ సూర్యప్రభ, డైరెక్టర్(పబ్లికేషన్స్) డాక్టర్ సుధ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : విద్యార్థులకు చదువే ప్రధానమని, క్రమశిక్షణ పట్టుదలతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉద్బోధించారు. నూతన ఆంగ్ల సంవత్సరం పురస్కరించుకుని గురువారం నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో కృష్ణ సంకల్పం పేరుతో వినూత్నంగా ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థులకు చిన్న సైజు బల్లలు, బాలికలకు సానిటరీ నాప్కిన్ కిట్లు, ముస్తాబు కిట్లు, ఉద్యోగులకు వివిధ రకాల ప్రయోజనాల పత్రాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేవలం పుష్పగుచ్ఛాలు, మిఠాయిలు వలన పెద్దగా ప్రయోజనం లేదని నలుగురికి సహాయం పడే ఏదైనా మంచి పని చేయాలని ఉద్దేశంతో జిల్లా యంత్రాంగం 'కృష్ణ సంకల్పం" పేరుతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. అదేవిధంగా ఈసారి జనవరి ఒకటో తేదీన ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఉపయోగపడే చిన్న సైజు బల్లలను, బాలికలకు శానిటరీ నాప్కిన్ ఇన్సినేరేటర్లు, ముస్తాబు కిట్లు అందజేసేందుకు ముందుకు వచ్చిన జిల్లా అధికారులందరినీ అభినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం నుండి మంచి స్పందన లభించిందని, మొత్తం 42 బాలికల వసతి గృహాలకు ఇన్సినిరేటర్లు అవసరం కాగా 48 వచ్చాయని, 9 10వ తరగతి పిల్లల కోసం 370 చిన్న సైజు బల్లలు అవసరం కాగా 972 వచ్చాయని వాటిని మిగతా తరగతి పిల్లలకు కూడా పంపిణీ చేస్తామన్నారు. అనంతరం రెవెన్యూ, ఎస్సీ సంక్షేమం, బీసీ సంక్షేమం వ్యవసాయ వైద్య ఆరోగ్యశాఖ లలో పనిచేస్తున్న పలువురు ఉద్యోగులకు సర్వీసు క్రమబద్ధీకరణ,వార్షిక ఇంక్రిమెంట్లు, ఇంక్రిమెంట్ల బకాయిలు, వేతన నిర్ధారణలకు

సంబంధించిన మంజూరు పత్రాలను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, బీసీ సంక్షేమ అధికారి రమేష్ పాల్గొన్నారు.

కేక్ కట్ చేసి విద్యార్థులకు తినిపిస్తున్న కొమ్మారెడ్డి కిషోర్

'కొమ్మారెడ్డి'లో నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి-బంటుమిల్లి : మండలంలోని కొమ్మారెడ్డి పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ , స్కూల్ సెక్రెటరీ ,కరెస్పాండెంట్ కె. యస్. వి. జి. శోభ కేక్ కట్ చేసి విద్యార్థులకు, ఉపాధ్యా యులకు, బోధనేతర సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సంక్రాంతి సంబరాలలో భాగంగా నిర్వహిం చిన ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందించారు. కొమ్మారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసి డెంట్ కొమ్మారెడ్డి చైతన్య, డైరెక్టర్ అండ్ వైస్ ప్రిన్సిపాల్ కొమ్మారెడ్డి హరిణి స్కూల్ హెచ్ఎం ఎన్. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రికి బండి రామకృష్ణ నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా) : స్థానిక బృందావన్ థియేటర్ దగ్గర తెలుగుదేశం క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రను ఉమ్మడి కృష్ణా జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. దుశ్శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛంతో అభినందించారు. జనసేన నాయకులు మాదివాడ రాము మచిలీపట్నం టౌన్ అధ్యక్షుడు గడ్డంరాజు తదితరులు పాల్గొన్నారు
అలాగే నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, బుల్లయ్య సోదరులను రాష్ట్ర మైనార్టీ మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ హసీమ్ బేగ్ గజమాలతో సత్కరించారు.

పలువురికి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సాయం

ప్రజాశక్తి-గన్నవరం : మానవత స్వచ్ఛంద సేవా సంస్థ, గన్నవరం శాఖ ఆధ్వర్యంలో వృద్ధులకు రగ్గుల పంపిణీ, పేద విద్యార్థులకు ఆర్థిక సాయం, వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం గురువారం అందించారు. ఈ సందర్భంగా మానవత స్వచ్ఛందా సేవా సంస్థ చైర్మన్ మదుపల్లి బాలకృష్ణ మాట్లాడుతూ చలి తీవ్రంగా ఉండటంతో కొత్తపేట, చెంచుల కాలనీ, గౌడ పేట, హరిజనవాడ, ఇస్లాం పేట, మర్లపాలెం ప్రాంతాలలోని పేద వృద్ధులకు వంద రగ్గులు పంపిణీ చేశామని అన్నారు. అలాగే పేద విద్యార్థుల విద్యావసరాలకు గాను జి. దివ్యమణి, ఎం. సంతోష్, జి. మహిమరాజులకు రోడ్డు ప్రమాదంలో గాయపడిన



సాయం అందిస్తున్న సభ్యులు

సూరగాని శ్రీనివాసరావుకు వైద్య సహాయం కోసం ఒక్కొక్కరికి 3 వేల రూపాయల చెక్కులు అందజేశామని అన్నారు. అధ్యక్ష కార్యదర్శులు వీసం ప్రసాదరావు, వివి కృష్ణమోహన్, కన్వీనర్ క్రాా వరప్రసాద్, ట్రెజరర్ పి. రామకృష్ణారావు, వడ్లమూడి వెంకటేశ్వరరావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రజాశక్తి' కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-పమిడిముక్కల : పేదల పక్షాన పోరాడే పత్రిక ప్రజాశక్తి అని పామరు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా పామర్రులోని ఎంఎల్ఎ కార్యాలయంలో ప్రజాశక్తి దినపత్రికను ఎంఎల్ఎ ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లింగమనేని బాబురావు, కొల్లిపర బాబి, తాతినేని ప్రదీప్, నాదెళ్ల సుబ్రహ్మణ్యం, జక్కా శ్రీనివాసరావు, మండల అభివృ ద్ధి అధికారి సీతారామరాజు, సిఐ చిట్టిబాబు, ఎస్ఐ శీను, పాల్గొన్నారు.

గన్నవరంలో దుప్పట్లు అందిస్తున్న దృశ్యం

గుడ్లవల్లేరు మండలంలో...

అనాథ ఆశ్రమంలో దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం - (ఉంగుటూరు) : నూతన సంవత్సరాన్ని సేవా భావంతో ప్రారంభించాలనే లక్ష్యంతో ఉషారామా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. గన్నవరం మానసిక కేంద్రం, పొట్టిపాడు 'వన్ వే విలేజ్ అనాథాశ్రమంలో చలికాలపు అవసరాల దృష్ట్యా మొత్తం 250 దుప్పట్లు, 250 బాత్ టవల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవిఎస్ వి ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమమే నిజమైన న్యూ ఇయర్ సంబరాలని అన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని కూరాడ గ్రామంలో వెంకటకోటేశ్వరరావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ, అన్నదాన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 50 మంది నిరుపేదలకు దుప్పట్లు, అన్నదానం పండ్లు పంపిణీ చేశారు. లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ వై పి సి ప్రసాద్ , లయన్స్ సభ్యులు పెరుమాళ్ళు, పరంధామయ్య, సత్తిరాజు, దాతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

విజి రామ్ జిపై 5న గ్రామసభలు

ప్రజాశక్తి-మొవ్వ : కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన ఉపాధి హామీ కొత్త చట్టం వికసిత్ భారత్‌జి రామ్ జిపై ఈనెల 5వ తారీఖున ఉయ్యూరు క్లస్టర్ పరిధిలోని అన్ని గ్రామాలలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఉయ్యూరు క్లస్టర్ ఏపీడీకే లక్ష్మీరెడ్డి పేర్కొన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయాల్లో 125 రోజుల ఉపాధి హామీపై నిర్వహించే ఈ సభలకు గ్రామస్తులందరు, జాబ్ కార్డు హోల్డర్లు అందరూ హాజరుకావాలని ఆయన సూచించారు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన కలెక్టర్

ప్రజాశక్తి మచిలీపట్నం అర్బన్ : కృష్ణా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుట్టల గోపిని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం జడ్జి బంగ్లాలో జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి పూల మొక్కను బహూకరించారు.

పుష్పగుచ్ఛం అందిస్తున్న కలెక్టర్

మోదుమూడి రహదారి నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-అవనిగడ్డ : పల్లెపండగ -2 కార్యక్రమంలో భాగంగా రూ కోటి 90 లక్షల తో ఆరు రోడ్ల నిర్మాణం పనులకు ఎమ్మెల్యే బుద్ధ బుద్ధ ప్రసాద్ శంకుస్థాపన చేశారు. గురువారం సాయంత్రం మోదుమూడి గ్రామంలో ఉపాధి పథకం నిధులు 91 లక్షలతో రెండు కిలోమీటర్ల ప్రధాన రహదారి నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అలాగే రూ 2,30,000 విలువ కలిగిన గోకుల షెడ్డు నిర్మాణానికి ఉపాధి నిధులు 2,07,000 లు మంజూరు కాగా లబ్ధిదారుల వాటా రు 23, వేల వ్యయంతో బచ్చు మల్లికార్జునరావు నిర్మించుకున్న గోకులం షెడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు బచ్చు వెంకట్నాథ్ ప్రసాద్, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయి బాబు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు, డిసి వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, పాల్గొన్నారు.

నేటి నుండి నాల్గో విడత రీసర్వే ప్రారంభం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కృష్ణాజిల్లాలోని మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు డివిజన్‌లలో నాలుగోవ విడత రీ సర్వే శుక్రవారం నుండి ప్రారంభిస్తున్నట్లు జిల్లా సర్వే, భూమి రికార్డ్స్ అధికారి ఎం. జోష్షిల ఒక ప్రకటనలో తెలిపారు. కావున రైతులకు సంబంధిత డాక్యుమెంట్లతోరీ సర్వేకి హాజరై తమ భూములను సర్వే చేయించుకోవాలని కోరారు.

4న సిఐటియు బహిరంగ సభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి -చల్లపల్లి : ఈనెల 4వ తేదీ విశాఖపట్నంలో జరిగే సిఐటియు అఖిలభారత బహిరంగ సభ ప్రదర్శనలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా సిఐటియు సహాయ కార్యదర్శి మర్రాపు పోలినాయుడు పిలుపునిచ్చారు. గురువారం సిపిఎం సభ్యుల వార్షిక విస్తృత సమావేశం స్థానిక గుంటూరు బాపనయ్య శ్రామిక భవనంలో మహమ్మద్ కరిముల్లా అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పోలినాయుడు మాట్లాడుతూ విశాఖ పట్టణంలో జరిగే బహిరంగ సభ ప్రదర్శనకు ప్రజా సంఘాలు నాయకులు, అసంఘటిత కార్మికులను సమీకరించి సభ జయప్రదం అయ్యేందుకు సహకరించాలన్నారు. సిపిఎం చల్లపల్లి మండల కార్యదర్శి యద్దనపూడి మధు మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన విబి జి రాంజీ ఉపాధి హామీ చట్టం నష్టాల గురించి వివరించారు. ఈనెల 5వ తేదీన జరిగే గ్రామసభల్లో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం చట్టాలను యథావిధిగా అమలు చేయాలని, గ్రామ సభల్లో ఉపాధి కార్మికులతో కలిసి

అర్జీలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ కార్మికులకు సన్మానం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: కొండపల్లి మునిసిపాలిటీ పరిధిలోని ఔట్‌ సోర్సింగ్‌లో పనిచేస్తున్న తొమ్మిది మంది కార్మికులు ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని తోటి కార్మికుల నడుమ జరుపుకున్నారు. కొండపల్లి మున్సిపాలిటీలో ఔట్ సోర్సింగ్ పారిశుద్ధ్య సిబ్బంది 9 మంది గురువారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా గరికె కృష్ణ (డ్రైవర్), పొన్నార్సు దుర్గ, గుంజ వెంకటేశ్వరరావు, సాతుపాటి రామారావు, పొదిలి బిక్షాలు, శ్రీరామ బక్కయ్యలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి పురపాలక చైర్మన్, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు పాల్గొన్నారు. పారిశుద్ధ్య కార్మికులతో కలిసి నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ చిట్టిబాబు మాట్లాడుతూ కొండపల్లి, ఇబ్రహీంపట్నం పంచాయతీలుగా ఉన్నప్పటి నుంచి మునిసిపాలిటీ ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకు పారిశుద్ధ్య కార్మికులుగా, డ్రైవర్గా, ఎలక్ట్రీషియన్‌గా ఔట్ సోర్సింగ్ విభాగంలో పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేస్తున్న వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఇన్నేళ్ళుగా నిబద్ధతతో పనిచేశారని వారి సేవలను కొనియాడారు. నిరంతరం ప్రజలే సేవే పరమావధిగా పనిచేసిన కార్మికులను సన్మానించడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: యుటిఎఫ్ క్యాలెండర్‌ను మండల విద్యాశాఖ అధికారి 1 సిహెచ్ పుష్పలత గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి బి రెడ్‌స్టార్, జిల్లా కార్యవర్గ సభ్యులు డి.హరి ప్రసాద్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ సూర్యనారాయణ, కెజే.ఆర్క్ స్ట్రాంగ్, గౌరవ అధ్యక్షులు పి.కృష్ణారావు, సహాధ్యక్షురాలు పి.మరియ కుమారి, సహాధ్యక్షులు ఎస్ కే.కరిముల్లా, కోశాధికారి ఎస్ కే అబ్దుల్ ఫరూక్, జిల్లా కౌన్సిలర్ జె శివ లీల, ఎమ్ సుగుణ కుమారి పాల్గొన్నారు.

జెవివి కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - తిరువూరు : జన విజ్ఞాన వేదిక (జెవివి) రూపొందించిన 2026 కేలెండర్‌ను ఆర్‌డిఓ మాధురి గురువారం తిరువూరులోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. సైన్స్ ఆవిష్కరణలతో, విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచేలా ఉందని కేలెండర్ రూపొందించటం అభినందనీయమని ఆర్‌డిఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.గంగాధర్, ఉపాధ్యక్షులు ఎం.హరికృష్ణ, నాయకులు పి.శీనయ్య, ఎం.సుధాకర్, బి.సైదులు, పి.శోభన్ బాబు, కె.పాపారావు, ఎం.రమేష్, పి.రామకృష్ణ పాల్గొన్నారు.

5 నుండి సంక్రాంతి ఆటల పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని షేర్ మొహమ్మద్ పేట గ్రామంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా, సిఐటియు, ఆవాజ్, ప్రజానాట్యమండలి సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని 'సంక్రాంతి ఆటలు యువజన మైత్రికి బాటలు' అనే నినాదంతో గ్రామస్థాయి ఆటల పోటీలకు సంబంధించిన కరపత్రాన్ని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఈ నెల 5న నుండి 10వ తేదీ వరకు క్రికెట్, 11న షటిల్, 12న చెస్, క్యారమ్స్, 13న వ్యాసరచన, 14న కబడ్డీ, 15న ముగ్గులు, రన్నింగ్, సైకిల్స్ స్లో, మోకులాగుడు, మ్యూజికల్ చైర్స్, చిన్న పిల్లలకు రన్నింగ్ వంటి పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఈ నెల 15న రాత్రి బహుమతులు అందజేస్తామని తెలిపారు. అనంతరం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు షేక్ గౌస్ మియా, షేక్ బడే మియా, కోట రవికుమార్, ప్రణయ్ తేజ, బాలు, షేక్ రహమత్, షేక్ రిహాన్, కె వెంకటేశ్వరరావు, కరుణ తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి విరాళాలు అందజేత

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుచున్న నిత్యాన్నదాన పథకానికి కోదాడ పట్టణానికి చెందిన డాక్టర్ జనపనేని భార్గవ్ చౌదరి, మాధవిల కుమార్తె బ్రాహ్మణి రూ.25,116లు, నందిగామ పట్టణానికి చెందిన కొప్పు రామారావు, సుశీల రూ.10,116లు గురువారం విరాళంగా అందజేశారు. దాతలకు ఆలయ అర్చకులు స్వామి వారి ప్రసాదాలు అందజేశారు.

బౌద్ధారామం అమరావతికి రండి

గవర్నర్‌కు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆహ్వానం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : బౌద్ధారామం అమరావతిని సందర్శించాలని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కోరారు. గురువారం విజయవాడలోని రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను భాష్యం ప్రవీణ్ కుటుంబ సమేతంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చారిత్రక పట్టణం అమరావతి విశేషాలు, అమలింగేశ్వరస్వామి ఆలయం, ప్రాముఖ్యతను వివరించారు. త్వరలో తప్పకుండా అమరావతిని సందర్శిస్తానని గవర్నర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఉత్సాహంగా న్యూ ఇయర్ వేడుకలు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలంలో నూతన సంవత్సర సంబరాలు మిన్నంటాయి. అర్ధరాత్రి దాటిన తర్వాత యువకులు బాణ సంచాకాలుస్తూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. కొన్ని చోట్ల స్థానిక ప్రజలకు విందు భోజనాలు చేసుకున్నారు. ఇక వివిధ చర్చిలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ నాయకులను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

3న గిరి ప్రదక్షిణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలో తిరుమలగిరి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈ నెల 3న గిరి ప్రదక్షిణ నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కే రవీంద్ర భరద్వాజ్, ఆలయ కార్యనిర్వహణ అధికారి కె సాంబశివరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి-విజయవాడ : జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. జిల్లా జాయింట్ కలెక్టర్ ఇలక్కియ, డిఆర్ఓ లక్ష్మీనరసింహతో పాటు ఆయాశాఖలకు చెందిన ఉన్నతాధికారులు కలెక్టర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా జిల్లా కలెక్టర్ కేక్ కట్ చేసి, అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారులు కెవి రమణ, కె రవి, వివి ప్రసాద్ పాల్గొన్నారు. విజయవాడ నగరపాలక సంస్థలో ఇన్‌చార్జి కమిషనర్, అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్), అదనపు కమిషనర్ ఎ రవీంద్రలకు ఆయా విభాగాల ఉన్నతాధికారులు, ఉద్యోగులు పుష్పగుచ్ఛాలు అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా ఇన్‌చార్జి కమిషనర్ కేక్ కట్ చేసి వివిఎంసిలోని అధికారులు, ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నగర పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ అధికారులు, సి.పి.ఓ.అధికారులు, సిబ్బంది కలిసి నగర పోలీస్ ఎస్.వి.రాజ శేఖర బాబు కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పోలీస్ కమీషనర్లు కృష్ణ కాంత్ పటేల్, షిరీన్ బేగం, తిరుమలేశ్వర రెడ్డి, కె.జి.వి.సరిత, కృష్ణ ప్రసన్న, సిబ్బంది అందరూ కలిసి నగర పోలీసు కమిషనర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.విజయవాడలోని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు నివాసం వద్ద నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొండా సిద్ధార్థ, బొండా రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- విజయవాడ సిటీ : స్థానిక బ్రాహ్మణ వీధిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గం కార్యాలయంలో వైసిపి కార్పొరేటర్లు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వెలంపల్లి సారథ్యంలో కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు యరద్ద ఆంజనేయ రెడ్డి, ఇర్ఫాన్, బాపట్ల కోటిరెడ్డి, చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు కొనకళ్ళ విద్యాధరరావు, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కంచికచర్ల : నూతన సంవత్సర వేడుకలు గురువారం కంచికచర్లలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యను టిడిపి మండల అధ్యక్షుడు, ఎఎంసి చైర్మన్ కోగంటి బాబు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ వైసిపి అధ్యక్షుడు వేమా సురేష్.. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** నూతన సంవత్సర ప్రారంభం సందర్భంగా మాజీ మంత్రి, కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (కేడీసీసీ బ్యాంక్) చైర్మన్ నెట్టెం రఘురామ్, నెట్టెం స్వర్ణకుమారి నివాసంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్, మార్కెట్ యార్డు చైర్మన్ మల్లెల సీతమ్మ, జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర, నియోజకవర్గ నాయకులు హాజరై నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు వైసిపి నూతన సంవత్సర కేలెండర్‌ను ఆవిష్కరించారు.

కలెక్టరేట్‌లో కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న సిబ్బంది

విజయవాడలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమా

నందిగామలో న్యూ ఇయర్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజగోపాల్, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

పామర్రులో ఎంఎల్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

ప్రజాశక్తి-మొవ్వ : మండలంలోని పెద పూడి బేతేలు ప్రార్థన మందిరంలో జరిగిన నూతన సంవత్సర వేడుకలలో పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. నూతన సంవత్సర వేడుకలలో భాగంగా పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజాను ఆయన కార్యాలయంలో కూచిపూడికి చెందిన నాయకులుకలసి శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేశారు. కూచిపూడి గ్రామ సర్పంచ్ భర్త కొండవీటి అమరబాలేశ్వరరావు, మండల తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి వీరంకి తులసీదాస్, పెడసనగల్లు సర్పంచ్ కైతేపల్లి అన్నామణి, వ్యాపారవేత్త కటకం పూర్ణచంద్రరావు, గొరిపర్తి వెంకటరమణమూర్తి,

అలాగే మొవ్వ మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎంపీపీ కొండేటి ఇందిర చందు దంపతులు, ఎంపీడీవో డి సుహాసిని, డిప్యూటీ ఎంపీడీవోలు పి త్రినాథ్, ఎన్ శ్రీలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి ఈడే వీర హనుమాన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం** : గన్నవరం ఆర్టీసీ బస్ స్టేషన్ సమీపంలో జరిగిన నూతన సంవత్సర వేడుకలలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యార్లగడ్డ నాయకులతో కలసి కేకు కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సదంర్భంగా మచిలీపట్టణం పార్లమెంటరీ కమిటీకి గన్నవరం నుండి ఎన్నికైన ఏడుగురు సభ్యులను సన్మానించారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో పలువురు అధికారులు డి.ఎస్.పి తాళ్లూరి విద్యా శ్రీతోపాటు పలు శాఖలకు సంబంధించిన అధికారులు,ఉద్యోగులు,రాజకీయ నాయకులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాల వారు ఎంఎల్ఎను కలసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వైఎస్ఆర్సిపి కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ను కూడా పలువురు రాజకీయ నాయకులు, ఉద్యోగులు కలసి శుభాకాంక్షలు తెలిపారు. కాగా ప్రముఖ పారిశ్రామి కవేత్త కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు కార్యాలయం వద్ద జరిగిన నూతన సంవత్సర వేడుకలలో ఆయన అభిమానులు కూటమి నాయకులు, కార్యకర్తలు, శ్రీనివాసు ను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి** : బంటుమిల్లి మండలం నాగేశ్వరావుపేట గ్రామంలోని తన స్వగృ హంలో ప్రజలు, కూటమి నాయ కులు, కార్యకర్తలతో కలిసి నూతన సంవత్సర వేడుకల్లో ఎంఎల్ఎ కాగిత కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. **ప్రజాశక్తి-గుడివాడ** : స్థానిక ఏలూరు రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోని ప్రజావేదికలో నూతన సంవత్సర వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 కొత్త సంవత్సరంలో ప్రజలందరూ సంతోషంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా తెలుగు యువత గజమాలతో వెనిగండ్లని సత్కరించారు. పట్టణా, రూరల్ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు,వాసే మురళి, మాజీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అలాగే స్థానిక ఆటోనగర్‌లోని శ్రీశ్రీనివాస ఆటో ఇంజనీరింగ్ వర్క్స్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను మున్సిపల్ మాజీ ఛైర్మన్ నుగలాపు వెంకటేశ్వరరావు, శ్రీనివాసా ఇండస్ట్రీ డైరెక్టర్ నుగలాపు సురేష్‌బాబులు ఘనంగా నిర్వహించారు. అలాగే నూతన సంవత్సరంలో నియోజకవరస్గ ప్రజలందరికి శుభం కలగాలని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు ఆకాంక్షించారు. గుడివాడ రూరల్ బొమ్ములూరు గ్రామంలోని రూపాంతర మినిస్ట్రీస్‌లో బొమ్ములూరు గ్రామానికి చెందిన వార కోటేశ్వరమ్మ జ్ఞాపకార్థం బొడ్డు రాణి, సునీతల సహకారంతో గురువారం సంఘంలోని మహిళలకు చీరల పంపిణీ నిర్వహించారు. **ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్** : నూతన సంవత్సరం వేడుకలు గురువారం స్థానిక జగన్నాథపురం లోని లంకిశెట్టి బాలాజీ కార్యాలయంలో వివిధ సంఘాలు, పార్టీల కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. నూతన సంవత్సరంలో పేదవాడు ఆకలితో ఉండకూడదని లంకి శెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు, హైదరాబాద్ కు చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్లు వర్ధిని డి శ్రీకాంత్, లంకిశెట్టి దీప్తి, వారి కుమార్తె వర్ధినిడి ఆశ్రిత ఆధ్వర్యంలో మచిలీపట్నం ముస్తాఖాన్ పేట లో దేవుని తోటలోని ఎస్టీ కాలనీలో గురువారం మధ్యాహ్నం రెండు వందల మంది పేదవారికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విశ్రాంత ఏజీఎం ఎల్ ఎస్ ఎస్ వి డి హనుమంతరావు, లంకిశెట్టి హరినాథ్ బాబు, లంకిశెట్టి పద్మావతి, నాగసాయి శ్రావణి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పామర్రు** : స్థానిక ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా కార్యాలయంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, టిడిపి కార్యకర్తలు, అభిమానులు స్థానిక ప్రజలు ఎమ్మెల్యే కుమార్ రాజాని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ డేటా ప్రాజెక్ట్ కమిటీ వైస్ ఛైర్మన్ వల్లూరుపల్లి గణేష్ ,పామర్రు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ జన్ను శోభన్ బాబు, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్, మండల టిడిపి అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ కార్యాలయంలో ఎంపీపీ దాసరి అశోక్ కుమార్, జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు తాడిశెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి కోసం పెద్ద వెంకటరెడ్డి, జిల్లా పార్టీ కార్యదర్శి సింహ తదితరులు అనిల్ కుమార్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, వైఎస్సార్ సీపీ పెడన నియోజకవర్గ ఇన్‌చార్జి ఉప్పాల రాములు న్యూ ఇయర్ కేక్‌ను కట్ చేశారు. వీరికి పలువురు వైసిపి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రామును వేమవరం శ్రీ కొండలమ్మ దేవస్థాన కమిటీ చైర్మన్ ఈడే వెంకట విష్ణుమోహన్‌రావు (మోహన్), ఈఓ ఆకుల కొండలరావులు కలసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు.

పామర్రులో ఎంఎల్‌ఎను కలిసిన మొవ్వ మండల నాయకులు

గన్నవరంలో...

ఎంఎల్‌ఎ రాముకు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

గుడివాడలో...

అవనిగడ్డలో...

394 రోజుకు చేరిన కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి : ఎసిసి సిమెంట్ కంపెనీ కార్మికులు తమకు రావలసిన నష్టపరిహారం కోసం చేస్తున్న పోరాటం గురువారం నాటికి 394వ రోజుకి చేరుకుంది. దీక్షలను సిఐటియు తాడేపల్లి కార్యదర్శి వేముల దుర్గారావు సిమెంట్ కంపెనీ కార్మికులతో కలిసి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా దీక్షలో కూర్చున్న వారిని ఆయన అభినందించారు. దీక్షల్లో ఎం.శారద, వేముల లక్ష్మీ, డి.రమణ, డి.సువర్ణకుమారి, వేము రిబ్కా కూర్చున్నారు. కూరపాటి స్టీఫెన్ అధ్యక్షతన జరిగిన దీక్ష సమావేశంలో సిఐటియు నాయకులు వేముల దుర్గారావు మాట్లాడుతూ సిమెంట్ కంపెనీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం యొక్క వైఖరి న్యాయం అయింది కాదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఎసిసి కార్మికుల పట్ల వ్యవహరించడం సరైనది కాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని ఎసిసి సిమెంట్ కంపెనీ కార్మికుల నష్టపరిహార సమస్యను పరిష్కరించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు ఆల్ ఇండియా మహా సభలు విశాఖపట్నంలో జరుగుతున్నందున సిమెంట్ కంపెనీ కార్మికుల యావన్మంది నాలుగో తేదీన విశాఖపట్నం చేరుకోవాలని ఆయన కోరారు. సిమెంట్ కంపెనీ కార్మికుల పోరాటానికి సిఐటియు మహాసభలు నిర్ణయాలు, భవిష్యత్తులో జరగబోయే ఉద్యమాలు, ఎసిసి కార్మికులు పోరుబాటే ఆయుధంగా సాగాలని కోరారు. మొక్కవోని దీక్షతో పోరాడుతున్నందుకు మరొకసారి ఎసిసి కార్మికులకు సిఐటియు అభినందనలు తెలియజేస్తున్నది దుర్గారావు అన్నారు. ఈ కార్యక్రమంలో కూరపాటి స్టీవెన్, సాంబశి వరావు, సూర్య ప్రకాష్, నాగేశ్వరరావు, సుభాని, దానయ్య, సాంబశివరావు, గురవయ్య, ఇమాంబి పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసం పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి లోని రాయల్ బాంకెట్స్ లో గురువారం సాయంత్రం జరిగిన సభలో " సుభానీ ఖయాల్" రచించిన "జుమావముబారక్.. ఇస్లాం వ్యక్తిత్వవికాసం" పుస్తకాన్ని బోధి రేకా కృష్ణార్జునరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మతసామరస్యం ఆవశ్యకతను వివరించారు. సుభానీ తన పుస్తకంలో మతాలతో సంబంధంలేని సమసమాజాన్ని స్థాపించడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమానికి మానవతా వేదిక అధ్యక్షులు కవి గోలి మధు అధ్యక్షు వహించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త నన్నపనేని నాగేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో యర్రగుంట్ల పాణిరావు, యోగా గురూజీ పడమట రాధాకృష్ణ, పొట్లాబత్తుని లక్ష్మణరావు, కళారత్న సయ్యద్ నశీర్ అహ్మద్, మొహమ్మద్ యూసఫ్ పాల్గొన్నారు.

దామర్ల రాజును సన్మానించిన మాస్టర్ వీవర్స్

ప్రజాశక్తి-మంగళగిరి : మంగళగిరి మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ సభ్యులు దామర్ల శివవెంకటరాజు తెలుగుదేశం పార్టీ గుంటూరు పార్లమెంట్ ఉపాధ్యక్షుడిగా నియమితులైనందుకు అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఆత్మీయ సత్కారం చేశారు. షరాఫ్ బజారులోని మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ కార్యాలయంలో మంగళగిరి మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జన్నాదుల వరప్రసాదరావు (మణి) అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పణిదపు వీరాస్వామి, కార్యదర్శి రావెల శివసత్యనారాయణ, కోశాధికారి వూట్ల పెదసుబ్బారావు, కార్యనిర్వాహక సభ్యులు దామర్ల చక్రవర్తి, మునగాల సీతారామస్వామి, నీలి నాగమల్లేశ్వర రావు, కొల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జొన్నాదుల మణి మాట్లాడుతూ తమ అసోసియేషన్ సభ్యుడైన దామర్ల శివవెంకటరాజు గతంలో మంగళగిరి మున్సిపల్ కౌన్సిలర్‌గా, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా, టీడీపీ మంగళగిరి పట్టణ అధ్యక్షుడిగా సేవలంది ంచారని, తాజాగా టీడీపీ గుంటూరు పార్లమెంట్ ఉపాధ్యక్షుడిగా నియమితులు కావడంపై హర్షం వ్యక్తంచేశారు. తమ అసోసియేషన్ నుంచి ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మున్సిపల్ ఛైర్మన్‌గా, రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా, అలాగే, మంత్రిగానూ సేవలందిం చారని తెలిపారు. తమ అసోసియేషన్ సభ్యులు పలువురు వివిధ పదవులు నిర్వర్తించారని గుర్తుచేశారు.

పారిశుధ్య కార్మికులకు స్వీట్లు అందజేత

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ : నూతన సంవత్సరాన్ని పురస్కరిం చుకొని ఎంటి ఎంసి పరిధిలోని కుంచన పల్లి గ్రామ సచివాలయంలో గురు వారం ఉదయం వైఎస్ఆర్సిపి నాయకులు పారిశుధ్య కార్మికులకు స్వీట్ బాక్సులను అందజేశారు. అనంతరం వైఎస్ఆర్‌సిపి గ్రామ కార్యాలయంలో నూతన సంవత్సర కేక్ కట్ చేసి, ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి తాడేపల్లి మండల అధ్యక్షులు అమర నాగయ్య, వైఎస్ ఆర్‌సిపి గ్రామ అధ్యక్షులు మిరియాల రాంబాబు, వైఎస్ఆర్‌సిపి గ్రామ సీనియర్ నాయకులు గడ్డం తాతయ్య, కూరపాటి సాంబిరెడ్డి, గ్రామం మాజీ సర్పంచ్ బిరుదు గడ్డ విజయేందర్ రావు, వైఎస్ఆర్‌సిపి యువజన విభాగం మండల ఉపాధ్యక్షులు నల్లపు రాంబాబు, కె.జాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ : ఎంటిఎంసి పరిధిలోని చిర్రావూరు గ్రామంలో కంటి ఆపరేషన్ చేయించుకొని ఇంటి వద్ద ఉంటున్న దేవిశెట్టి శివ నారాయణకు గురువారం ఉదయం మంగళగిరి ఏఎంసీ డైరెక్టర్ వీరిశెట్టి శ్రీనివాసరావు 5000 రూపాయలను తన కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా వీరిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో ఐదువేల రూపాయలను కంటి ఆపరేషన్ అయి ఇంటి వద్ద ఉంటున్న శివ నారాయణకు అందజేశామన్నారు. గ్రామంలో పేదలకు ఏ సమస్య వచ్చినా టిడిపి పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ నాయకులు, బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలి

- సిహెచ్ బాబూరావు పిలుపు
- హాకర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి-విజయవాడ : హాకర్స్, తోపుడు బండ్ల యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో విజయవాడ బీసెంట్ రోడ్డులోని కళామందిర్ దగ్గర నూతన సంవత్సర వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐటియు రాష్ట్ర నాయకులు సిహెచ్ బాబూరావు, జిల్లా ఉపాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్, నగర కార్యదర్శి కె దుర్గారావు విచ్చేసి కేక్ కట్ చేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ... కేంద్రంలోని మోడీ, రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వాలు అనుసరిస్తోన్న మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా రానున్న కాలంలో సంఘటితంగా మరిన్ని పోరాలకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కార్మికులను కట్టుబానిసలుగా చేస్తూ మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా వచ్చే నెల 12న జరిగే దేశ వ్యాప్త సమ్మెలో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొని విజయవంతం చేసేందుకు హాకర్స్‌లో ప్రచారం విస్తృతంగా జరగాలని కోరారు. షాపుల్లో పని చేస్తున్న గుమస్తాలు, హాకర్స్ వారి వారి సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కలిసి పోరాడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి ఎం.సోమేశ్వరరావు, షాపు ఎంప్లాయీస్ యూనియన్ నగర అధ్యక్షులు జి.వెంకటేశ్వరరావు, హాకర్స్ యూనియన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు భూలోకం, మురళి, కార్యనిర్వాహక కార్యదర్శి బి.లక్ష్మణ్, నాయకులు మస్తాన్, స్రవంతి, సూరమ్మ తదితరులు పాల్గొన్నారు.

డిజిపికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సిపి

ప్రజాశక్తి-విజయవాడ : నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు రాష్ట్ర డిజిపి కార్యాలయంలో డిజిపి హరీష్ కుమార్ గుప్తాను గురువారం మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నగర పోలీస్ కమిషనర్‌తో పాటు డిప్యూటీ పోలీస్ కమిషనర్లు కృష్ణ కాంత్ పటేల్, తిరుమలేశ్వర రెడ్డి, లక్ష్మి నారాయణ, జివి.సరిత, కృష్ణ ప్రసన్న , షిరీన్ బేగం, డిజిపి హరీష్ కుమార్ గుప్తాను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

నిత్యం నీటి పరీక్షలు

- వివిఎంసి కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాశక్తి-విజయవాడ : ప్రతిరోజు నీటి పరీక్షలు నిర్వహించి ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందిస్తున్నామని వివిఎంసి కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతిరోజు నీటి పరీక్షలు నిర్వహిస్తున్నారని, పాత పైప్ లైన్లతో లీకేజీ సమస్యలు వచ్చే ప్రతి పైప్లైన్ లు మార్చి కొత్త పైప్ లైన్లు వేసి ఎక్కడ లీకేజీ లేకుండా నీరు కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తూ ఉన్నారని, ప్రతి ఒక్కరికి శుద్ధమైన త్రాగునీరు సరఫరా అవుతుందా లేదా అని ప్రతి రోజు అధికారులు నిరంతర పర్యవేక్షణతో నిర్ధారించుకుంటున్నారని, ప్రత్యేకంగా కొండప్రాంతాలలో త్రాగునీటి సమస్య లేకుండా ప్రతిరోజు అసిస్టెంట్ ఇంజనీర్లు, ఎమినిటీలు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజలతో మాట్లాడి వారికున్న సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరించుకుంటూ ఎటువంటి త్రాగునీటి సమస్యలు లేకుండా చూస్తున్నారని కమిషనర్ అన్నారు.

నీటని పరీక్షిస్తున్న ఉద్యోగి

సిఐటియు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి-విజయవాడ : కృష్ణలంక 22వ డివిజన్‌లోని స్వర్గపురి ఆటో స్టాండ్ (సిఐటియు), స్వర్గపురి కార్మికులు సంయుక్తంగా నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా సిఐటియు నగర నాయకులు పుప్పాల కృష్ణ కేక్ కట్ చేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణా మాట్లాడుతూ... కార్మికులందరూ ఐక్యంగా ఉండి, వారి సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. విశాఖలో జరుగుతున్న సిఐటియు అఖిలభారత మహాసభలలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు బత్తుల చిన్నారావు, కమిటీ సభ్యులు, స్వర్గపురి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం కార్యాలయంలో... :

అలాగే ఇదే డివిజన్‌లోని సిపిఎం కార్యాలయం మనుకొండ భవన్‌లో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. ముందుగా నాయకులు బత్తుల చిన్నారావు కేక్ కట్ చేసి పార్టీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తాతా సాంబయ్య, కాయల లక్ష్మణ, టి తాండవకృష్ణ, వాజా శ్రీనివాసరావు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

విజయవాడను 'సూపర్ స్వచ్ లీగ్ సిటీ'గా నిలపాలి : ధ్యానచంద్ర

ప్రజాశక్తి-విజయవాడ : ఈ ఏడాది (2026)లో కూడా విజయవాడను సూపర్ స్వచ్ లీగ్ సిటీలలో ఒకటిగా నిలబెట్టుకోవటం నగర ప్రజలందరి బాధ్యత అని నగర కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రజలందరూ కాలుష్యాన్ని తగ్గించే దిశగా హరితాంధ్రప్రదేశ్ వైపు అడుగులు వేయాలని, రెడ్యూస్, రీ-యూస్, రీసైకిల్ పద్ధతులు పాటించాలని, ఇంటి వద్దనే తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని, పర్యావరణహితమైన వస్తువులను వాడి సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నియంత్రించాలని, 2026లో కూడా విజయవాడను ఉన్నతమైన స్థానంలో నిలబెట్టాలని కమిషనర్ ధ్యానచంద్ర ప్రజలను కోరారు.

వసతి గృహం తనిఖీ

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ జాతీయరహదారి-65 సమీపంలోని వసతి గృహాన్ని ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహ భవనం స్థితి, మౌలిక వసతులు, పరిసరాల శుభ్రతను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, భోజన సదుపాయాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అన్న విషయాలపై అధికారులను ఆరా తీశారు.

నగరాల వెల్ఫేర్ సొసైటీ కేలండర్, డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ సిటీ

నగరాల హెల్త్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 2026 కేలండర్, డైరీల ఆవిష్కరణ కార్యక్రమం గురువారం చిట్టినగర్‌లోని శ్రీ నగరాల సీతారామ స్వామి అమ్మవార్ల దేవస్థానం కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. అనంతరం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రజావైద్యశాల నిర్వాహకులు, సొసైటీ నాయకులు డాక్టర్ వి.శ్రావణ కుమార్‌ను అతిథులు అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిబిఎ జనరల్ సెక్రటరీ కనిశెట్టి రంగారావు, స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం జాతీయ కార్యదర్శి రాంపిళ్ళ జయప్రకాష్ (జేపీ), వైసిపి గుంటూరు పార్లమెంటరీ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ హాజరై కేలండర్, డైరీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ నగరాల హెల్త్ అండ్ వెల్ఫేర్ సొసైటీ చేపడుతున్న ఆరోగ్య, సేవా, సంక్షేమ కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా నగరాల సంఘం అధ్యక్షులు నల్లాన సూర్యారావు, నాయకులు కామందులు నరసింహారావు, ఇలిపిళ్ళ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న పలువురు ప్రముఖులు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : నూతన సంవత్సరం రోజున శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో రద్దీ కొనసాగింది. నూతన సంవత్సరం ప్రారంభం నాడు పలువురు ప్రముఖులు దుర్గమ్మను దర్శించుకున్నారు. రాష్ట్ర హైకోర్టు సిట్టింగ్ జడ్జ్ జస్టిస్ టిసిడి.శేఖర్, డిజిపి హరీష్ కుమార్ గుప్తా కుటుంబ సభ్యులతో కలిసి వేర్వేరుగా దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం అమ్మవారి చిత్రపటం, శేష వస్త్రం, ప్రసాదాలను బహూకరించారు.

కోస్టల్ బ్యాంకుకు జాతీయస్థాయి అవార్డు

- బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ వేణుగోపాల రెడ్డి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పేద సామాన్య మధ్య తరగతి ప్రజలకు రుణాలు మంజూరులో సరళతరమైన విధానాలు అవలంబించడం కారణంగా కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ చేతుల మీదుగా జాతీయస్థాయి బెస్ట్ బ్యాంక్ అవార్డును అందుకోవడం తమకు గర్వకారణమని కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ బి వేణుగోపాల రెడ్డి తెలిపారు. గాయత్రీ నగర్‌లోని కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ వేణుగోపాల రెడ్డి మాట్లాడుతూ చాంబర్ ఆఫ్ ఇండియన్ మైక్రో స్మాల్ అండ్ మీడియం సంస్థ డిసెంబర్ 22న న్యూఢిల్లీలో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో బెస్ట్ బ్యాంక్ అవార్డును అందుకున్నట్లు తెలిపారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి దీపక్ శర్మ ఈ అవార్డులకు న్యాయ నిర్ణేతగా వ్యవహరించినటు తెలిపారు. తమ బ్యాంకు ప్రజలకు సులభతరమైన వడ్డీతో అతి తక్కువ సమయంలో రుణాలు అందిస్తోందని, తమ బ్యాంకు చేస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డును అందించినట్లు ఆయన పేర్కొన్నారు. 1999వ సంవత్సరంలో విజయవాడ నగరంలో తమ బ్యాంకు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రస్తుతం 12 జిల్లాల్లో 50 శాఖలతో కార్యకలాపాలు సాగిస్తున్నట్లు వెల్లడించారు. తమ బ్యాంకు కళ్యాణమస్తు పథకం కింద వివాహ ఖర్చులకు రుణాలు, రైతులు వ్యవసాయ భూమి కొనుగోలు చేసుకునేందుకు రుణాలు, చిరు వ్యాపారులు వారి వ్యాపార అభివృద్ధి కోసం రుణాలు, ప్రైవేట్ పాఠశాలలు వాటి అభివ ద్ధికి రుణాలు, కోల్డ్ స్టోరేజీలు, గోదాములకు రసీదులపై రుణాలు, గృహ వాహన వ్యక్తిగత రుణాలు అతి తక్కువ వడ్డీకే అందిస్తూ సమాజాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు. సమావేశంలో బ్యాంకు చీఫ్ క్రెడిట్ ఆఫీసర్ మారుతీ రావు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ పి.హేమంత్ కుమార్ పాల్గొన్నారు